# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 01 | సంచిక: 301 | పేజీలు: 4 | వెల: 4/- | శనివారం ● 11, మే 2024 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి




## హైదరాబాద్‌లో తన ఐడియా ఆఫ్ ఇండియాను వివరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

**హైదరాబాద్,మే10 (నమస్తే ఉదయం):** నాలుగోవ విడత పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది.నేటితో ప్రధాని మోదీ తెలంగాణ ఎన్నికల ప్రచారం ముగిసింది.ఎల్బీ స్టేడియం సభలో పాల్గొన్న మోదీ..పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి ఫినిషింగ్ టచ్ గట్టిగానే ఇచ్చారు.ఇప్పటి వరకు ఒక లెక్క..ఇప్పుడొక లెక్క..అన్నట్లు

మిగతా.. 2లో



### బీజేపీని పారదోలి
# దేశాన్ని రక్షించాలి


**ఆ పార్టీకి బీఆర్ఎస్ పరోక్ష సహకారం**

**రాజ్యాంగం, రిజర్వేషన్ల రక్షణ కోసం కాంగ్రెసను గెలిపించాలి**

**నకిరేకల్ జనసభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే**

**నల్లగొండ, మే 10 (నమస్తే ఉదయం):** 'దేశంలో దళిత, ఆదివాసీలు, బీసీలు, ఆర్థికంగా వెనుకబడినవర్గాలకు అండగా ఉన్న రాజ్యాంగాన్ని, రాజ్యాంగం ద్వారా ప్రాప్తించిన రిజర్వేషన్లను తొలగించాలని కుట్రపన్నిన బీజేపీని ఈ ఎన్నికల్లో పారదోలండి.. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడేందుకు పోరాడుతున్న కాంగ్రెసను ఆశీర్వదించండి' అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు. శుక్రవారం భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నల్లగొండ జిల్లా నకిరేకల్‌లో ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తరపున నిర్వహించిన జనసభలో ఆయన మాట్లాడారు. తెలంగాణకు ప్రధాని మోదీ ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. పదేళ్ల బీజేపీ పాలనలో తెలంగాణకు చేసిందేమీ లేకపోగా, నెహ్రూ, ఇందిర హయాంలో స్థాపించిన ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ఖాజీపేట రైల్వే కోచ్‌ఫ్యాక్టరీ, ఐటీఐఆర్ ప్రాజెక్టుపై మోదీ ఇచ్చిన హామీలు ఎంతవరకు వచ్చాయో ప్రజలకు తెలుసని, అబద్ధాలతోనే వారు కాలం గడుపుతున్నారని దుయ్యబట్టారు. దళిత, ఆదివాసీ, బీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని బీజేపీ చెబుతున్నా బీఆర్ఎస్ గానీ, కేసీఆర్ గానీ ఎందుకు నిలదీయడం లేదో ప్రజలకు అర్థమవుతోందన్నారు. ఆ రెండు పార్టీలు

మిగతా.. 2లో




# తెలంగాణలో.. ట్రిపుల్ ఆర్ ట్యాక్స్

**అందరికీ న్యాయం.. ఇదే మా ఐడియా ఆఫ్ ఇండియా**

**4న దేశం గెలవబోతోంది.. దేశ వ్యతిరేకులు ఓడిపోతున్నారు**

**లూటీ.. వారసత్వ రాజకీయాలు.. ఇదే కాంగ్రెస్ ట్రాక్ రికార్డు**

**రాముణ్ని పూజిస్తే దేశద్రోహమా?.. ఇండీ కూటమితో భద్రం**

**బీఆర్ఎస్ నకలు కాంగ్రెస్.. కారుకు ఓటేస్తే కాంగ్రెస్‌కు వేసినట్టే**

**బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం పెన్ను కదల్చడం లేదు**

**కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి..**

**అందుకే ముస్లిం రిజర్వేషన్లకు ఆ పార్టీ మద్దతు**

**ఎల్బీస్టేడియం, నారాయణపేట జనసభల్లో ప్రధాని మోదీ**

**హైదరాబాద్, మే 10 (నమస్తే ఉదయం):** తెలంగాణలో ఒకవైపు ఆర్ఆర్ ట్యాక్స్ పేరిట వసూళ్లు జరుగుతుండగా.. హైదరాబాద్‌లో మరో ఆర్(రజాకార్) ట్యాక్స్ కూడా వసూలవుతోందని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఆర్ఆర్ ట్యాక్స్‌పై చర్చ బాగా జరుగుతోంది. ఒక ఆర్.. తెలంగాణాకు సంబంధించినది కాగా, మరో ఆర్.. ఢిల్లీది. ఈ రెండు 'ఆర్'లూ హైదరాబాద్‌ను, తెలంగాణను ఏటీఎంగా మార్చుకున్నాయి. నేను ఎవరి పేరూ ఎత్తలేదుగానీ.. డబుల్ ఆర్ ట్యాక్స్‌పై ఇక్కడి సీఎం స్వయంగా వివరణ ఇచ్చుకున్నారు. హైదరాబాద్‌లో మరో ఆర్ ట్యాక్స్ ఉంది. ఆర్... అంటే రజాకార్ ట్యాక్స్.. ఇది హైదరాబాద్ పాత నగరంలో కనిపిస్తుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ మద్దతుతో మజ్లిస్ ఈ పన్ను వసూలు చేస్తోంది" అని ఆయన ధ్వజమెత్తారు. "అందరికీ న్యాయం.. ఎవరినీ బుజ్జగించకపోవడం.. ఇదే ఐడియా ఆఫ్ ఇండియా" అని తేల్చిచెప్పారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఆయన నారాయణపేట జిల్లా కేంద్రంలో, సాయంత్రం హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో నిర్వహించిన జనసభల్లో పాల్గొని ప్రసంగించారు.

పదేళ్ల కిందట ఎల్బీ స్టేడియం వేదికగా జరిగిన తమ పార్టీ బహిరంగసభను దేశ రాజకీయాల్లో ఓ మేలిమలుపుగా ఆయన అభివర్ణించారు. ఆ సభకు తాము టికెట్ పెడితే, జనం టికెట్ కొనుక్కొని మరీ వచ్చారని మోదీ గుర్తుచేశారు. "కాంగ్రెస్ వద్దు.. బీఆర్ఎస్ వద్దు.. ఎంఐఎం వద్దు.. బీజేపీకే ఓటేద్దాం.. గెలిపిద్దాం అని తెలంగాణ అంటోంది" అని వ్యాఖ్యానించారు. తాను తెలంగాణలో ఎక్కడికి వెళ్లినా అద్భుత స్పందన కనిపించిందని వివరించారు. "జూన్4న దేశం గెలువబోతోంది. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పం గెలువబోతోంది. భారత్ వ్యతిరేకులు ఓడిపోబోతున్నారు. ఆత్మనిర్భర్ భారత్, సీఏఏ, యూనిఫాం సివిల్ కోడ్, ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దును వ్యతిరేకిస్తున్నవాళ్లు ఓడిపోబోతున్నారు" అని మోదీ జోస్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచీ మధ్యతరగతి ప్రజలకు వ్యతిరేకం

మిగతా.. 2లో

## కేసీఆర్ మెడలు వంచింది నేనే..

**ప్రభుత్వాన్ని గద్దె దించింది నేనే..**

**కేసీఆర్ కంటే కేటీఆర్ దాదాగిరే ఎక్కువ**

**బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,మే10 (నమస్తే ఉదయం):** కేసీఆర్ పై బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు నీ గడీలు బద్దలు కొట్టిం..నీ మెడలు వంచి..నీ ప్రభుత్వాన్ని గద్దె దించి.. నిన్ను ఫామ్ హౌస్ నుంచి గుంజుకొచ్చి ధర్నా చౌక్ వద్ద నిలబెట్టింది నేనే అంటూ కేసీఆర్ పై కరీంనగర్ ఎంపీ, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ హిందూ ధర్మం మీద కసితో.. హిందువులు అంటే కోపంతో ఉన్నావ్.. అంతేకాదు హిందూ దేవుళ్లంటే భయంతో ఉన్నావని కేసీఆర్‌పై తీవ్రంగా మండిపడ్డారు. అయితే నిన్న కరీంనగర్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బండి సంజయ్ ఇవాళ మాట్లాడుతూ.. కరీంనగర్‌లో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలకు గాను తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అయితే.. కేసీఆర్ మతం గురించి మాట్లాడితే సెక్యులర్ మేం మాట్లాడితే మతతత్వమా? అని ప్రశ్నించారు. అంతేకాకుండా.. కేసీఆర్ నిన్న కరీంనగర్‌కు వచ్చి 80 శాతం ఉన్న హిందువుల గురించి మాట్లాడకుండా, 20 శాతం ఉన్న ముస్లింలను ఒక్కటి కావాలని పిలుపునిచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ మాట్లాడుతూ.. హిందుగాళ్లు.. బొందుగాళ్లు అన్న ఆయనకు కరీంనగర్ ప్రజలు బుద్ధి చెప్పారన్నారు.ఇక ఇప్పుడు మరోసారి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. కాగా.. కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఆయన పెట్టిన పోలీస్ వలయాన్ని ఛేధించుకొని హైదరాబాద్ భాగ్యలక్ష్మి ఆలయం

మిగతా.. 2లో

## తెరుచుకున్న జ్యోతిర్లింగ క్షేత్రం కేదారనాథ్

**మిన్నంటిన హరహర మహదేవ్ నినాదాలు**

**తొలిదర్శనం చేసుకున్న సిఎం పుష్కర్ సింగ్ థామి**



**కేదార్‌నాథ్,మే10(నమస్తే ఉదయం):** పరమశివుడి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉత్తరాఖండ్ లోని కేదార్‌నాథ్ ఆలయం తెరుచుకుంది. శుక్రవారం అక్షయ తృతీయ శుభ సందర్భంగా.. భజనలు, 'హర్ హర్ మహాదేవ్' కీర్తనల మధ్య ఆలయ తలుపులను అధికారులు తెరిచారు. ఈ సందర్భంగా చాపర్లతో పూల వర్షం కురిపించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కేదార్ నాథ్ అలయాన్ని సందర్శించుకునేందుకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా ఆలయాన్ని సందర్శించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులు అధికారులు తెరిచారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం

మిగతా.. 2లో

### మోదీకి పాలమూరు
## పౌరుషాన్ని రుచిచూపండి

**పెంచి పోషించిన కాంగ్రెస్‌పైనే అరుణమ్మ పగబట్టింది**

**ఆమెను గెలిపిస్తే మాజీ ఎమ్మెల్యే ఇసుక దోపిడీ ఖాయం**

**కేసీఆర్ ధన దాహానికి నిదర్శనం పాలమూరు ఎత్తిపోతల**

**మక్తల్ జనజాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**మక్తల్, (నమస్తే ఉదయం):** తెలంగాణ పౌరుషాన్ని, పాలమూరు పౌరుషాన్ని మోదీకి రుచి చూపించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మక్తల్ జన జాతర సభలో ఆయన ప్రసంగించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తోంది. మతాల మధ్య, మనుషుల మధ్య

మిగతా.. 2లో

### నేటి సాయంత్రం 5 గంటలతో
# ముగియనున్న ఎన్నికల ప్రచారం


**ఎన్నికల విధుల్లో 2,79,519 మంది సిబ్బంది**

**ఇవాళ రాష్ట్రానికి షా, ప్రియాంక**

**వికారాబాద్, వనపర్తి సభలకు షా**

**తాండూరు, కామారెడ్డి సభల్లో ప్రియాంక గాంధీ ప్రసంగం**

**ప్రెస్‌మీట్‌కే కేసీఆర్ పరిమితం**



**హైదరాబాద్, మే 10 (నమస్తే ఉదయం):** అకాల వర్షాలతో ఠారెత్తించిన ఎండలు కాస్త తగ్గి వాతావరణం కొంతమేర చల్లబడినా ఎన్నికల ప్రచారంలో మాత్రం అదే 'వేడి'! ఆ హీట్ ఇప్పుడు 'చివరి' అంకానికి చేరుకుంది. ఓటరు మహాశయులను ప్రసన్నం చేసుకునేందుకు హామీల కుమ్మరింతలు.. పరస్పర విమర్శలతో వివిధ పార్టీల నేతలు ఇప్పటికే చెప్పాల్సిందంతా చెప్పేసినా ఇంకా ఇంకా చెప్పాలనే తహతహతో ఉన్న వారికి మరో 24 గంటలు మాత్రమే మిగిలాయి! శనివారం సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారం ముగియనుంది. పోలింగ్‌కు మరో 48 గంటల సమయమే ఉండటంతో శనివారం వివిధ పార్టీల అగ్రనేతలు ప్రచారాన్ని హోరెత్తించనున్నారు. ఈసారి తెలంగాణ నుంచి బీజేపీకి పక్కాగా డబుల్ డిజిట్‌లో సీట్లు తెచ్చిపెట్టాలన్న లక్ష్యంతో ప్రధాని మోదీ.. మార్చి, ఏప్రిల్, మే నెలల్లో నాలుగు దఫాలుగా రాష్ట్రంలో పర్యటించారు. చివరగా శనివారం నారాయణపేట, హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలోని బహిరంగ సభలో పాల్గొన్నారు. మొత్తంగా మోదీ రాష్ట్రంలో పది బహిరంగ సభలు, పలు రోడ్‌షోల్లో పాల్గొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే మూడు దఫాలు రాష్ట్రంలో పర్యటించి, బీజేపీ ప్రచార పర్వంలో ఊపు తెచ్చారు. నేడు మరోమారు ఆయన వనపర్తి, వికారాబాద్ బహిరంగ సభల్లో పాల్గొంటారు. లోక్‌సభ ఎన్నికల్లోనూ తెలంగాణ నుంచి మెజారిటీ సీట్లను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ఉధృతంగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇప్పటికే రాష్ట్రంలో మూడుసార్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. తొలుత తుక్కుగూడలో కాంగ్రెస్ గ్యారెంటీ హామీలను ప్రకటించి వెళ్లారు. మే 5న ఆదిలాబాద్ లోక్‌సభ స్థానం పరిధిలోని నిర్మల్, మహబూబ్‌నగర్ ఎంపీ పరిధిలోని గద్వాల్‌లోని బహిరంగ సభల్లో పాల్గొన్నారు. మే 9న మరోమారు తెలంగాణకొచ్చి మెదక్ లోక్‌సభ పరిధిలోని నర్సాపూర్‌తో పాటు హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొని జోష్ తెచ్చారు. ఎన్నికల ప్రచారంలో

మిగతా.. 2లో

## ప్రధానిగా రాహుల్ ప్రమాణం చేస్తారు

**మేమంతా క్రికెట్ జట్టు లాగా ఉన్నాం**

**కలసి పనిచేస్తూ గెలుపు దిశగా వెళుతున్నాం**

**పార్లమెంటరీ వ్యవస్థను ధ్వంసం చేసిన మోడీ**

**ఇండియా కూటమి ఘన విజయం సాధిస్తోంది**

**మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మంత్రి ఉత్తమ్ ధీమా**



**హైదరాబాద్,మే10(నమస్తే ఉదయం):** క్రికెట్ టీమ్ లాగా మేము పటిష్ఠంగా ఉన్నామని ఇండియా కూటమి గెలుస్తుందని రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వాన్ని కాపాడుకునే సత్తా మాకుంది. మేం 11 మందిమి మంచి టీమ్‌గా పని చేస్తున్నాం. మా ప్రభుత్వానికి వచ్చే ఇబ్బందేమీ లేదు. రేవంత్ సీఎంగా, భట్టి డిప్యూటీ సీఎంగా, మేం మంత్రులుగా కలిసి పనిచేస్తున్నాం. మేమంతా క్రికెట్ టీంలా పనిచేస్తున్నాం' అని మంత్రి ఉత్తమ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మీట్ ది ప్రెస్‌లో ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ వ్యవస్థను మోదీ ప్రభుత్వం ధ్వంసం

మిగతా.. 2లో



## రూ.9 లక్షల కోట్లు ఇస్తే... గాడిదగుడ్డు అంటారా?

**బీజేపీని ఎదుర్కోలేక పిరికిపందల్లా తప్పుడు ప్రచారం**

**భాగ్యనగర జన సభలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**హైదరాబాద్, (నమస్తే ఉదయం):** భాగ్యనగరంలో శుక్రవారం జరిగిన జన సభలో ప్రధాని మోదీతో పాటు కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సభలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 17కు 17 ఎంపీ సీట్లలో బీజేపీ పోటీ చేస్తోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయంగా ఎదుర్కోలేక ప్రజల దృష్టి మరల్చేందుకు పిరికిపందల్లా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల్లో ఏం అమలు చేశారో, ఎలా చేయబోతున్నారో చెప్పకుండా బీజేపీపై తప్పుడు ప్రచారంతో బురదజల్లుతున్నారు. వారిని చూసి ప్రజలు నవ్వు కుంటున్నారు. వారిని ప్రజలు నమ్మడం లేదు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ సర్టిఫికెట్ తమకు అవసరం లేదని ప్రజలు చెబుతున్నారు. మోదీ లేని దేశాన్ని ప్రజలు ఊహించలేదు.

మిగతా.. 2లో

# బీజేపీని పారదోలి దేశాన్ని రక్షించాలి

మొదటిపేజీ తరువాయి..

పరోక్షంగా సహకరించుకుంటున్నాయని ఆరోపించారు. దేశంలో పేద, బడుగు, బలహీనవర్గాలకు అండగా ఉన్న రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ చివరి రక్తపుబొట్టు వరకు పోరాడుతుందన్నారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు రక్షించాలంటే ఈ ఎన్నికల్లో కాంగ్రెస ను గెలిపించాలని విన్నవించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు గ్యారెంటీలు అమలు చేసిందన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుతోందని, రూ.500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్ వస్తోందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. పంద్రాగస్టు నాటికి రైతులకు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. అదేవిధంగా పేదవర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే పేద మహిళల ఖాతాల్లో రూ.1లక్ష నగదు బదిలీ చేస్తామని చెప్పారు. నిరుద్యోగులకు కేంద్రంలో 30లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, కనీస మద్దతు ధర చట్టం చేస్తామని హామీ ఇచ్చారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామలకిరణ్‌కుమార్‌రెడ్డిని, ఎమ్మెల్సీగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలని కోరారు.

### కార్యకర్తలకు ఆపద వస్తే ఐదు నిమిషాల్లో వాలుతా : రాజగోపాల్‌రెడ్డి

కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా ఐదు నిమిషాల్లో వాలుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. జన సభలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ కార్యకర్తలు పట్టుదలతో పని చేసి భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. నకిరేకల్, మునుగోడు తనకు రెండు కళ్లతో సమానమన్నారు. ఒకటి పుట్టిల్లు, మరొకటి మెట్టినిల్లులా



అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానన్నారు. సూర్యాపేట, నకిరేకల్ నియోజకవర్గాల్లో బీఆర్ఎసకు చెందిన పొట్టి నాయకులు ఏమాత్రం అభివృద్ధి చేయలేదన్నారు. కాంగ్రెసలో గెలిచిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎసకు అమ్ముడు పోయారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ చచ్చిన పార్టీ అని, ఆ పార్టీని ప్రజలు ఆదరించే పరిస్థితిలో లేరన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ, అసెంబ్లీ ఎన్నికల్లో నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెసకు 65వేల మెజారిటీ వచ్చిందని, ఎంపీ ఎన్నికల్లో లక్ష మెజారిటీ రావాలన్నారు. కార్యక్రమంలో ఉప ము ఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి, ఎమ్మెల్యేలు అనిల్ కుమార్‌రెడ్డి, మందుల సామేల్, లక్ష్మారెడ్డి, జయవీర్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, మాజీ మంత్రి జానారెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, మాజీ ఎమ్మెల్సీలు నేతి విద్యాసాగర్, పూల రవీందర్, దైద రవీందర్, కొండేటి మల్లయ్య, చామల శ్రీనివాస్, నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి, పి.శంభయ్య, చనగాని దయాకర్, కోట మల్లికార్జునరావు, పాల్గొన్నారు.

### ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి కృషి : కిరణ్‌కుమార్‌రెడ్డి

ఎన్ఎసయూఐ, యూత్ కాంగ్రెసలో పనిచేసిన ఒక సామాన్య కార్యకర్తనైన తనకు ఎంపీగా పోటీచేసే అ వకాశాన్ని కాంగ్రెస్ కల్పించిందని, సామాన్యుడైన తనను ఎంపీగా గెలిపిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విన్నవించారు. ఈ ప్రాంత సమస్యలపై తనకు అవగాహన ఉందని, రాష్ట్ర ప్రభుత్వంలోని మంత్రులు, ఎమ్మెల్యేల సహకారంతో వాటన్నింటినీ పరిష్కరిస్తానని, కేంద్రం నుంచి రావాల్సిన పథకాలు, ని?ధులు తీసుకువస్తానని హా మీ ఇచ్చారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మాదిరిగానే తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించి ఎంపీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణలో.. ట్రిపుల్ ఆర్ ట్యాక్స్

మొదటిపేజీ తరువాయి..

అని ఆయన ఆరోపించారు. మధ్య తరగతి వారు ఐస్‌క్రీంలపై ఖర్చుచేస్తూ ధరల పెరుగుదలను విమర్శిస్తారంటూ ఒక కాంగ్రెస్ నేత గతంలో వ్యాఖ్యానించారని గుర్తుచేశారు. "కాంగ్రెస్ పార్టీ మధ్యతరగతివారికి సంబంధించి కనీస ప్రస్తావన కూడా తన మేనిఫెస్టోలో చేయలేదు.. కానీ, మధ్య తరగతి వారి ఆస్తులను ఎక్స్‌రే తీస్తుందట! దానిని తమ ఓటుబ్యాంకు కోసం వినియోగించాలని యోచిస్తోంది" అని మోదీ ఆరోపించారు.

"మీ సంపదపై మీ వారసులకు అధికారం ఉంటుందా? ఉండదా? మీ సంపదకు కోతపెట్టే ప్రభుత్వం మీకు అంగీకారమా?"అని ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించారు. దేశం ఇప్పుడు డిజిటల్ పవర్.. స్టార్టప్ పవర్.. ఆర్థిక శక్తి, అంతరిక్ష శక్తి అయిందని.. ఇదీ తన ట్రాక్ రికార్డ్ అని మోదీ వివరించారు. "లూటీ.. లూటీ.. సంతుష్టీకరణ.. వారసత్వం, ఉగ్రవాదాన్ని పెంచిపోషించడం.. కాంగ్రెస్ ట్రాక్ రికార్డు" అని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో దిల్‌సుఖ్‌నగర్‌లో సీరియల్ బాంబు పేలుళ్లు జరిగాయని.. హోటళ్లకు, సినిమాలకు వెళ్లినవారు బాంబు పేలుళ్లకు బలయ్యేవారని ఆవేదన వెలిబుచ్చారు. "కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇలాంటివి చాలా జరిగాయి.. కానీ, ఇప్పుడు ఇలాంటివి జరుగుతున్నాయా?" అని ప్రశ్నించారు. కేంద్రంలో బలమైన ఎన్డీయే ప్రభుత్వం ఉండడం వల్లే, దేశవ్యాప్తంగా పేలుళ్లు ఆగాయని స్పష్టం చేశారు. ఇది ఇండియా కూటమికి నచ్చట్లేదని.. అందుకే మోదీని తొలగించేందుకు ఒక్కటై మళ్లీ పాత రోజులు తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నాయని దుయ్యబట్టారు. దేశం ఉగ్రవాదుల కబంధ హస్తాల్లోకి వెళ్లకూడదని పిలుపునిచ్చారు. "ఐడియా ఆఫ్ ఇండియా అంటే.. వేల సంవత్సరాల సంస్కృతి, వారసత్వం.. సత్యమేవ జయతే.. వసుధైవ కుటుంబం.. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీ గరీయసి, నరుడే నారాయణుడు, మానవసేవే మాధవ సేవ, దేవుడే సర్వోన్నతుడనే భావన.. ఐడియా ఆఫ్ ఇండియా అంటే అందరికీ న్యాయం చేయడం..



కొందరిని బుజ్జగించకపోవడం"అని వ్యాఖ్యానించారు. ఈ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ మాట్లాడుతోందని దుయ్యబట్టారు.

### లక్షల కోట్లు ఇచ్చినా..

గడిచిన పదేళ్లలో కేంద్రం రాష్ట్రానికి లక్షల కోట్ల నిధులు ఇచ్చినా.. అవి ప్రజలకు ఉపయోగపడకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కరప్షన్ (అవినీతి) ఏటీఎంలా మార్చుకున్నాయని.. నారాయణపేట సభలో మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ బీఆర్ఎసకు జిరాక్స్‌లా మారిందని.. మొన్నటివరకు రాష్ట్రంలో అ?ధికారంలో ఉన్న బీఆర్ఎస్ జేబులు నింపుకుంటే, ఇప్పుడు కాంగ్రెస్ కూడా అలాగే చేస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పదేళ్లుగా చేసిన లూటీని కాంగ్రెస్ కొన్ని నెలల్లోనే చేసిందని విమర్శించారు. బీఆర్ఎస్ అవినీతిపై ఇప్పటికీ పెన్ను కదల్చడం లేదని ఎద్దేవాచేశారు. 2009లో ఇక్కడి నుంచి కేసీఆర్‌ను గెలిపిస్తే.. తెలంగాణ వచ్చాక ఆయన మహబూబ్‌నగర్ జిల్లాను, ఈ ప్రాంతాన్ని మరిచిపోయారని మండిపడ్డారు. కొత్త సీఎం కూడా ఇక్కడి నుంచే గెలిచారని, ఆయన కూడా ఢిల్లీ హైకమాండ్ ముందు తలవంచుకొని వారిని ఖుషీ చేయడానికి లెక్కాపత్రాలు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఈ పరిస్థితి మార్చాలంటే ఎక్కువ మంది బీజేపీ ఎంపీలను ఢిల్లీకి పంపాలని కోరారు. మహబూబ్‌నగర్ సీటును గెలుచుకునేందుకు ఒక మహిళను అవమానించేలా సీఎం మాట్లాడుతున్నారని, 13వ తేదీన జరిగే పోలింగ్‌లో దీనికి జవాబు చెప్పాలని పిలుపునిచ్చారు. ముస్లిం రిజర్వేషన్ల విషయంలో పూర్తి శక్తి పెట్టి పనిచేస్తున్న కాంగ్రెస్.. మాదిగల రిజర్వేషన్లను పట్టించుకోవడం లేదన్నారు.

### నరనరానా జాతి వివక్ష..

కాంగ్రెస్ నరనరానా జాతి వివక్ష ఉందని మోదీ ఆరోపించారు. ఆ పార్టీ యువరాజు (రాహుల్) సిద్ధాంతకర్త (పిట్రోడా) దేశ ప్రజలను చైనీయులతో, ఆఫ్రికన్‌లతో పోల్చారని మండిపడ్డారు. "సదరు సిద్ధాంతకర్త యువరాజుకు ఖతర్నాక్ ఐడియాలను ట్యూషన్ చెప్పి మరీ నేర్పించారు. ఆ ట్యూషన్ చెప్పే వ్యక్తి మరో మాట చెప్పాడు.. రామ మందిరానికి వెళ్లి శ్రీరాముడిని దర్శించుకోవడం, శ్రీరామనవమి వేడుకలు నిర్వహించడం పొరపాటు అట. శ్రీరాముణ్ని పూజించడం తప్పా? అదేమైనా దేశద్రోహమా" అంటూ పిట్రోడాపై నిప్పులు చెరిగారు. దేశాన్ని ముక్కలు ముక్కలు చేసేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్, ఇండీ కూటమి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఒక వర్గం ఓట్ల కోసం కాంగ్రెసతోపాటు అలాంటి పార్టీలు ఎంతకైనా తెగిస్తాయని.. అందులో భాగంగానే హైదరాబాద్‌ను ఎంఐఎంకు ధారాదత్తం చేశాయని విమర్శించారు. "ఎస్సీ, ఎస్టీ, బీసీల రిజర్వేషన్ తగ్గించి మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ యోచిస్తోంది. బీసీల కోటాను తగ్గించి ముస్లింలకు కేటాయించడం వల్ల బీసీలు ఎంత నష్టపోయారో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కనిపించింది. ఇదే మోడల్‌ను దేశవ్యాప్తంగా తీసుకువచ్చేందుకే కాంగ్రెస్ తలపోస్తోంది"అని మండిపడ్డారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రాన్ని మరింత వేగవంతంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. బీఆర్ఎసకు ఓటేస్తే కాంగ్రెస్‌కు వేసినట్లేనని అన్నారు.

# నేటి సాయంత్రం 5 గంటలతో ముగియనున్న ఎన్నికల ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

చివరిరోజు రాష్ట్రానికి ప్రియాంక గాంధీ రానున్నారు. శనివారం మధ్యాహ్నం తాండూరులో జరిగే జనజాతర సభలో, కామారెడ్డిలో జరిగే రోడ్‌షోలో పాల్గొంటారు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రచార బాధ్యతలను ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తన భుజాలపై వేసుకొని ఎలక్షన్ క్యాంపెయిన్ నిర్వహించారు. మొత్తం 27 రోజుల్లో 56 సభలు, కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలు నిర్వహించారు. ప్రచారం చివరి రోజు రేవంత్, ప్రియాంక పాల్గొనే రెండు సభలతో పాటు రోడ్‌షోల్లో పాల్గొంటారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలైన బీఆర్ఎస్, లోక్‌సభ ఎన్నికల్లో గౌరవప్రదమైన సీట్లు గెలవాలనే లక్ష్యంతో బీజేపీ, కాంగ్రెసకు దీటుగానే ప్రచారం నిర్వహించింది. బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతు ప్రచారం చేసేందుకు ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఏప్రిల్ 24న బస్సుయాత్ర చేపట్టారు. శనివారం ఆయన బీఆర్ఎస్ ఆఫీసులో మీడియా సమావేశంతో తన ప్రచారాన్ని ముగించనున్నారు.

### ఎన్నికల విధుల్లో 2,79,519 మంది సిబ్బంది

లోక్‌సభ నాలుగోదశ ఎన్నికల నేపథ్యంలో.. తెలంగాణలో ఎన్నికల ప్రక్రియ తుది ఘట్టానికి చేరుకుంది. 17 లోక్‌సభ స్థానాల పరిధిలో 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు పూర్తిచేసింది. షెడ్యూల్ ప్రకారం ఎన్నికల ప్రచార ప్రక్రియ శనివారం సాయంత్రం 5 గంటలతో ముగియనుంది. అన్ని లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 35,809 పోలింగ్ స్టేషన్లలో 2,79,519 మంది సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. కాగా, 13న పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకొని నేటి సాయంత్రం 5 గంటల నుంచి సోమవారం పోలింగ్ పూర్తయ్యే వరకు రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాలను మూసి ఉంచాలని ఎన్నికల సంఘం సంబంధిత విభాగాలను ఆదేశించింది.

## హైదరాబాద్‌లో తన ఐడియా ఆఫ్ ఇండియాను

# వివరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని మోదీ ప్రసంగం అడుగడుగునా ఉర్రూతలు ఊగిస్తూ సాగింది.ప్రధాని విషయాన్ని స్పష్టంగా ప్రజలకు వివరిస్తుంటే, జనం నుంచి అంతే రేంజ్‌లో రియాక్షన్ రావడంతో,ఎల్బీ స్టేడియం మొత్తం మోదీ నినాదాలతో మార్మోగింది.తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో 10 నుంచి 12 సీట్లు గెలవాలన్నదే టార్గెట్‌గా కమలనాథులు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. అందుకే అగ్రనేతలు తెలంగాణపై స్పెషల్ ఫోకస్ పెట్టారు.ఈ నేపథ్యంలోనే హైదరాబాద్, మల్కాజిగిరి,చేవెళ్ల,సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాలను కలిపి ఎల్బీ స్టేడియంలో భారీ బహిరంగ సభ నిర్వహించారు బీజేపీ నేతలు. అయితే..చివరి సభలో మోదీ,తీవ్రస్థాయిలో విపక్షాలపై విరుచుకుపడ్డారు.జూన్ 4 తర్వాత ఉమ్మడి పౌరస్మృతి వ్యతిరేకులు,ఆర్టికల్ 370 రద్దు వద్దన్న వ్యక్తులు పారిపోక తప్పదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.మధ్య తరగతి ప్రజల కలలను భారతీయ జనతా పార్టీ సర్కార్ నెరవేరుస్తోందన్నారు.గత పదేళ్లలో ఎన్నో సమస్యలకు ఎన్డీయే సర్కార్ పరిష్కారం చూపిందన్న మోదీ.డిజిటల్ రంగంలో,స్టార్టప్ సంస్థల్లో నేడు భారత్ సూపర్ పవర్ వంటి అనేక అంశాల్లో సాధించిన విజయాలే మోదీ ట్రాక్ రికార్డ్ అయితే,దేశాన్ని లూటీ చేయడం,వారసత్వ రాజకీయాలు చేయడంలో దేశాన్ని విభజించి పాలించాలనేది ఆ పార్టీ కుట్ర అని మోదీ విమర్శించారు.రాముడికి పూజ చేయడం తప్పా? దేశ ద్రోహమా? అన్నారు మోదీ.రామమందిరం,రామనవమి జరుపుకోవడం సరికాదన్నారు కాంగ్రెస్ నేతలు.రాముడిని పూజించడం భారతదేశ ఆలోచనకు విరుద్ధమని వారు అంటున్నారు.ఎప్పుడూ ఫారిన్ లెన్స్‌తో భారతదేశాన్ని చూసే కాంగ్రెస్‌కు భారతదేశం అనే ఆలోచన లేదన్నారు మోదీ. ఏది ఏమైనప్పటికీ భారతదేశం ఆలోచన ఏంటో ఒక్కటిగా వివరించారు ప్రధాని నరేంద్ర మోదీ. భారతదేశం ఆలోచనభారతదేశపు వేల సంవత్సరాల నాటి సంస్కృతికి ప్రతిబింబం.ఐడియా ఆఫ్ ఇండియా అంటే.. సత్యమేవ జయతే భారతదేశం ఆలోచన..అహింస అత్యున్నత మతం.భారతదేశం ఆలోచన అంటే ఆచరః పర్మో ధర్మః.భారతదేశం ఆలోచన అంటే... అహింసో పరమ ధర్మం...ఐడియా ఆఫ్ ఇండియా అంటే ఏకం సత్ విప్రా,బహుధా వదంతి ఐడియా ఆఫ్ ఇండియా అంటే వసుధైక కుటుంబం. భారతదేశం ఆలోచన అంటే సర్వ పంత్ సమానత్వం

ఐడియా ఆఫ్ ఇండియా అంటే అప్ దీపో భవ

ఐడియా ఆఫ్ ఇండియా అంటే బుద్ధం శరణం గచ్ఛామి

భారతదేశ ఆలోచన అంటే సర్వే భద్రాణి పశ్యన్తు,మా కశ్చిద్ దుఃఖ్ భాగ్ భవేత్

భారతదేశం ఆలోచనదాతృత్వ సాతాన్ విభూతే

భారతదేశం ఆలోచన..మానవ సేవయే..మానవ సేవ

భారతదేశం ఆలోచన అంటే ఈశ్వర్..సర్వభూతానన్

ఐడియా ఆఫ్ ఇండియా అంటే అన్ని వెలుగుల మధ్య సమానత్వం.భారతదేశం ఆలోచన దేవుడు గొప్పవాడు

భారతదేశం ఆలోచన..మనిషిలో నారాయణుడు,జీవిలో శివుడు! భారతదేశం ఆలోచన దేవి సర్వభూతేషు మాత్రి లాంటి సంస్థ.ఐడియా ఆఫ్ ఇండియా మా విద్విషవహై.ఐడియా ఆఫ్ ఇండియామిచ్చామి దుక్కడం.భారతదేశం ఆలోచన..లక్ష్మణుడికి తన బంగారు లంకపై ఆసక్తి ఉండేది.తల్లి జన్మస్థలం,స్వర్గం, స్వర్గం,పేదరికం,జనని జన్మ భూమిచ్చా.. స్వర్గాధపి, ధరియసి, అందుకే ఈ భూమి..నాకు స్వర్గం కంటే ప్రియమైనది అంటూ ప్రధాని మోదీ ఎమోషనల్ ప్రసంగం చేశారు.అంతేకాదు,ఇవి శ్రీరాముడి మాటలు మాత్రమే కాదు,ఈ రోజు భారతదేశం ఈ ఆలోచన కేవలం నమ్మకాలకే పరిమితం కాలేదు.ఈ భారత దేశపు ఆలోచనే నేటి భారతదేశానికి గుర్తింపు అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు.ఈ భారతదేశం ఆలోచన నేడు భారతదేశం వాయిస్ అన్నారు. మరి అందుకే ఈరోజు ఐడియా ఆఫ్ ఇండియా అంటే అంతర్జాతీయ యోగా దినోత్సవం. భారతదేశం ఆలోచన అంటే ఒక భూమి,ఒక కుటుంబం,ఒక భవిష్యత్తు.భారతదేశం ఆలోచన అంటే ప్రపంచానికి ఒక సూర్యుడు ఒక భూమి ఒక గ్రిడ్ ఆలోచన,ఐడియా ఆఫ్ ఇండియా అంటే చంద్రునిపై శివశక్తి పాయింట్, ఐడియా ఆఫ్ ఇండియామదర్ ఆఫ్ డెమోక్రసీ,భారతదేశం ఆలోచన అంటే..అందరికీ న్యాయం, ఎవరికీ శాంతి భద్రతలు, భారతదేశం ఆలోచనకు వ్యతిరేకంగా మనకు ఈ ప్రేరణ లభించిన శ్రీరాముని ఆరాధనను వద్దంటుంది.అంతేకాదు,అటు బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. బీఆర్ఎస్‌లాగే..కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తోందన్నారు ప్రధాని మోదీ.కాంగ్రెస్ హామీలు మరిచి.. ఫేక్ వీడియోల దుకాణం తెరిచిందని విమర్శించారు.ఆర్ఆర్ ట్యాక్స్‌పై ఢిల్లీలో సైతం చర్చ జరుగుతుందన్నారు మోదీ. వీటన్నింటికి సమాధానం చెప్పే సమయం దగ్గరకు వచ్చిందన్నారు. వారసత్వ రాజకీయాలే కాంగ్రెస్ ట్రాక్ రికార్డ్. గతంలో బాంబు పేలుళ్లు జరిగేవి..ఇప్పుడు జరుగుతున్నాయా? అన్ని ప్రధాని మోదీ ప్రశ్నించారు.ఢిల్లీలో బలమైన ప్రభుత్వం వచ్చే పేళ్లు ఆగిపోయాయి.కాంగ్రెస్‌కు ఓటు వేయడమంటే మళ్లీ పాత రోజులను ఆహ్వానించడమే అన్నారు.మీ సంపదను లాక్కునేవారు కావాలా? సంపదను పెంచేవారు కావాలా? తేల్చుకోవాలని మోదీ సూచించారు.

# కేసీఆర్ మెడలు వంచింది నేనే..

మొదటిపేజీ తరువాయి..

వద్దకు వెళ్లి జైశ్రీరామ్ అని గర్జించిన వ్యక్తిని తానే అన్నారు. సూటిగా చెబుతున్నానని, హిందువుల కోసం పని చేస్తానని, కరీంనగర్ అభివృద్ధి కోసం పని చేస్తానని, మోదీ బాటలో పయనిస్తానని తెలిపారు. దీంతో.. కరీంనగర్‌కు వచ్చిన కేసీఆర్ ఓ వర్గం ఓట్లను ఏకం కావాలని చెబుతున్నారని ఇక్కడ బీఆర్ఎస్ అభ్యర్థి ఓడిపోతే ఆ మతం పుచ్చుకొని రాజకీయాల నుంచి తప్పుకుంటావా? అని సవాల్ చేశారు. కేసీఆర్ హిందూ ధర్మాన్ని హేళన చేసేలా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని అందరూ గుర్తించాలన్నారు. ఇక హిందువులంతా ఒక్కటైతే ఎలాంటి గుణపాఠం ఉంటుందో నిరూపించుదామన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ.. బండి సంజయ్ హిందువుల గురించి, హిందూ సమాజం గురించి మాట్లాడుతున్నారని, మీ కోసం కొట్లాడే వ్యక్తిని తాను మాత్రమే అని బీఆర్ఎస్ కార్యకర్తలారా.. అన్నారు. కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చి తమాషాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే.. నిన్న కేటీఆర్ భైంసాకు వెళితే హనుమాన్ భక్తులు నిలదీశారని గుర్తు చేశారు. ముస్లింలు కూడా బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. కాగా.. మేం ధర్మం కోసం, అభివృద్ధి కోసం రాజకీయం చేస్తామన్నారు.

# ప్రధానిగా రాహుల్ ప్రమాణం చేస్తారు

మొదటిపేజీ తరువాయి..

చేసిందని విమర్శించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి పార్లమెంట్‌లో ఎక్కువ మంది ఎంపీలను సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని.. బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరన్నారు. దేశాన్ని బనానా రిపబ్లిక్‌గా మార్చారన్నారు. మరొకసారి మోదీ ప్రధాని అయితే పాకిస్థాన్, రష్యా, నార్త్ కొరియా లాగా దేశం తయారవుతుందని వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోడీ హయాంలో పార్లమెంటులో ఒక్కటైనా చర్చ జరిగిందా అని ప్రధాని మోదీపై విమర్శలు చేశారు. పార్లమెంట్ వ్యవస్థను మోడీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని ఆరోపించారు. స్వాతంత్రం వచ్చిన నాటి నుండి పార్లమెంట్ లో ఎక్కువ మంది ఎంపీలని సస్పెండ్ చేసింది బీజేపీ ప్రభుత్వమని ఫైర్ అయ్యారు. .బిల్లుల మీద కనీసం చర్చ కూడా చేయరని విమర్శించారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేస్ లు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మరొక సారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమక్రసి ఉండదని తెలిపారు. మోడీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదని తెలిపారు. దేశాన్ని ఎలా విభజించాలనీ

బీజేపీ ఆలోచన చేస్తుందని ఆరోపించారు. బీజేపీ తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదని బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుంది.కాళేశ్వరం విషయం లో జరిగిన తప్పులకు కెసీఆర్ జనాలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ వాళ్ళు ఇప్పటికే చాలా ప్రభుత్వాలు కూల్చారు..కానీ తెలంగాణ లో బీజేపీ వాళ్ళ ఆటలు ఇక్కడ సాగవని అన్నారు. ఈడీ, సీబీఐ, ఇన్కమ్ ట్యాక్స్ కేసులు ప్రతిపక్ష పార్టీల నేతల మీద పెడతారని మండిపడ్డారు. మరోసారి బీజేపీ వస్తే పార్లమెంటరీ డేమోక్రసీ ఉండదన్నారు. మోదీ ఇచ్చిన ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదన్నారు. మోదీ ప్రభుత్వం ఎస్ఎస్‌పీకి చట్ట బద్దత కల్పిస్తామని చెప్పారని.. ఇప్పటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ స్కీం కింద ఒక్క ఇళ్లు కూడా కట్టలేదన్నారు. అగ్నివీర్ దేశ రక్షణకు మంచిది కాదని తెలిపారు. ప్రధాన మంత్రిగా మోదీ దిగజారి మాట్లాడుతున్నారని విరుచుకుపడ్డారు. బీజేపీకి తెలంగాణలో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ ఉండదంటూ సంచలన కామెంట్స్ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు వస్తాయని అన్నారు. బీఆర్ఎస్ త్వరలోనే వీఆర్ఎస్ తీసుకుంటుం దంటూ సెటైరికల్ కామెంట్స్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోదీ ప్రభుత్వం ప్రైవేట్ దళారిలకు అమ్మిందని ఆరోపించారు. ఇరిగేషన్‌ను కేసీఆర్ సర్వ నాశనం చేశారన్నారు. కాళేశ్వరం విషయంలో జరిగిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రూ.9 లక్షల కోట్లు ఇస్తే... గాడిదగుడ్డు అంటారా?

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ప్రజలందరూ బీజేపీని ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ అభివృద్ధికి నరేంద్ర మోదీ నాయక త్వంలో చిత్తశుద్ధితో పనిచేస్తాం. మాకు కావాల్సింది తెలంగాణ ప్రజల సర్టిఫికెట్ మాత్రమే. రేవంత్ ఏ సభకు వెళ్లినా తలపై గాడిదగుడ్డు పెట్టుకుని వెళుతున్నారు...సిగ్గుండాలి. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం రూ.9 లక్షల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేస్తే దాన్ని గాడిద గుడ్డుతో పోలుస్తున్నాడు. మోదీ ప్రభుత్వం రైతులను ఆదుకునేలా మూడు విడతల్లో రైతుల అకౌంట్లలో జమ చేస్తోంది. అనేక రకాలుగా తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే మిడి మిడి జ్ఞానంతో బీజేపీని విమర్శిస్తున్నారు. మే 13న ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.

# తెరుచుకున్న జ్యోతిర్లింగ క్షేత్రం కేదారనాథ్

మొదటిపేజీ తరువాయి..

ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే, శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఇక దాదాపు ఆరు నెలల పాటు మూసి

ఉన్న ఈ ఆలయ తలుపులు భక్తుల దర్శనార్థం నేడు తెరిచారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టి కేదారేశ్వరుడిని దర్శించుకుంటున్నారు. మరోవైపు యమునోత్రి ఆలయం కుండా ఉదయం 7 గంటలకే తెరుచుకుంది. గంగోత్రిఆలయం మాత్రం మధ్యాహ్నం 12:20 గంటలకు తెరుచుకోనుంది. ఇక చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12న తెరవనున్నట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మెన్ అజేంద్ర అజయ్ తెలిపారు. తన భార్య గీతా ధామితో కలిసి కేదార్‌నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వచ్చిన భక్తులకు సీఎం పుష్కర్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. యాత్రికులు సురక్షితంగా, సంతృప్తికరంగా ప్రయాణం సాగించాలని ఆయన ఆకాంక్షించారు, గత సంవత్సరాల్లో మాదిరిగానే ఈ కార్యక్రమం ఆనందం, ఉత్సాహంతో పూర్తవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, కేదార్‌నాథ్ ధామ్‌తో పాటు, యమునోత్రి ఆలయ పోర్టల్స్, యమునా నది పవిత్ర స్థలాన్ని కూడా భక్తుల కోసం తెరిచారు. గంగోత్రి ఆలయ తలుపులు మధ్యాహ్నం 12.20 గంటలకు తెరవనున్నారు అధికారులు. భూమిపై వైకుంఠంగా (విష్ణువు నివాసం) పరిగణించబడే బద్రీనాథ్ ధామ్ మే 12వ తేదీ ఉదయం 6 గంటలకు తెరుచుకోనుంది.

# మోదీకి పాలమూరు పౌరుషాన్ని రుచిచూపండి

మొదటిపేజీ తరువాయి..

చిచ్చు పెట్టాలని ప్రయత్నిస్తోంది. యూపీలో ఎంతో మంది రాజకీయ ఉద్దండులు ఉన్నా అక్కడకు పెట్టుబడులు ఎందుకు రావడంలేదు? ఇందుకు మత కలహాలు కారణం కాదా? బీజేపీకి ఓటు వేస్తే రాష్ట్రం వందేళ్లు వెనక్కు వెళుతుందన్నారు. తెలంగాణలో 68 శాతం కృష్ణా నదీ జలాలు ఉంటే అందులో 52 శాతం ఈ ప్రాంతం నుంచే వస్తాయి. కళ్ల ముందు కృష్ణమ్మ బిరాబిరా తరలిపోతున్నా కన్నీళ్లు పెట్టుకునే పరిస్థితి ఇక్కడి ప్రజలది. పదేళ్ల కేసీఆర్ పాలనలో పాలమూరు ఎత్తిపోతల పూర్తి కాలేదు. జూరాల సామర్థ్యం పెంచలేదు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పూర్తి కాలేదు. పాలమూరు ఎత్తిపో తలను కేసీఆర్ తన ధన దాహానికి ఉపయోగించుకున్నారు తప్ప ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వలేదని ధ్వజమెత్తారు.

ఢిల్లీనుంచి మోదీ మనపై దండయాత్రకు బయలుదేరారు. మన ఇంటి దొంగలు ఆయనకు మద్దతుగా ఇక్కడ కత్తి పట్టుకుని తిరుగుతున్నారు. కాంగ్రెస్‌ను ఓడిరచాలని కుట్రలు చేస్తున్నా రు. అరుణమ్మ ఒక్కసారి ఎంపీ కాకుంటే తెలంగాణకు వచ్చే నష్టం లేదు.. పాలమూరుకు వచ్చే కష్టం లేదు..కానీ, ఇక్కడ కాంగ్రెస్‌ను గెలిపించకపోతే పాలమూరు భవిష్యత్తు గందరగోళంలో పడుతుంది.. అరుణమ్మ గెలిస్తే మీ మాజీ ఎమ్మెల్యే మళ్లీ ఊర్ల మీద పడతాడు. ఇసుక దోపిడీకి పాల్పడుతాడు. మంత్రిని చేసిన కాంగ్రెస్‌ను అరుణమ్మ ఓడిరచాలని పగపట్టింది. మీరు పెం చిన ఈ చెట్టును నరకాలని ఢిల్లీనుంచి గొడ్డలి పట్టుకుని బయలుదేరారు. బంగ్లా రాజకీయాల ను తిప్పికొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల్లో మన పాలమూరు ఆత్మగౌరవాన్ని గెలిపించుకుందాం. నా చివరి రక్తపు బొట్టు వరకు పాలమూరు ప్రజలకు రుణపడి ఉంటా. వంశీచంద్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# కట్టు కథలతో అల్లిన స్టోరీ ఢిల్లీ ఎక్సైజ్ కేస్

### ఇంటర్వ్యూలో వెల్లడించిన కెటిఆర్

**హైదరాబాద్,మే10(నమస్తే ఉదయం):** కేవలం ఊహాజనిత కట్టుకథలతో అల్లిన ఒక స్టోరీ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఏఎన్ఐ ఇంటర్వ్యూలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ అనేది ఢిల్లీ ప్రభుత్వ అంతర్గత వ్యవహారం. ఈ దేశంలో అనేక పాలసీలు మార్చారు. అదానీ కోసం బొగ్గు పాలసీ, విమానయాన పాలసీ మార్చిన విషయం వాస్తవం కాదా..? వాళ్ళ మీద ఏం చర్యలు తీసుకున్నారు అని కేటీఆర్ ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా ఢిల్లీ పాలసీ కేసు విచారణ చేస్తున్నా ఒక రూపాయి అయినా ఎక్కడైనా రికవరీ చేశారా..? కేవలం ఊహాజనిత కట్టుకథలతో అల్లిన ఒక స్టోరీ ఈ ఎక్సైజ్ పాలసీ కేసు. న్యాయ వ్యవస్థపై పూర్తిస్థాయి నమ్మకం ఉంది. మోదీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. బలమైన ప్రాంతీయ పార్టీ నాయకులు ఉండకూడదన్న లక్ష్యంతో ఈ రకంగా బీజేపీ వ్యవహరిస్తుంది. బీజేపీలో చేరిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.



మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లో పోలీసుల రూట్ మార్చ్

# పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు గట్టి బందోబస్తు : ఏసీపీ టి.శ్రీనివాస్

**బుద్వేల్, మే10(నమస్తే ఉదయం):**
ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పోలింగ్ బూత్ ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రాజేంద్రనగర్ ఏసిపి తుల శ్రీనివాస్ తెలిపారు. మైలార్ దేవ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం ఇన్స్పెక్టర్ పి మధు ఆధ్వర్యంలో రూట్ మార్చ్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఏసీపీ తుల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి నిఘా, బందోబస్తుతో పాటు వీడియో చిత్రీకరణ చేస్తున్నామన్నారు. ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలన్నారు . శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వారి పట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు.

**అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో....**

అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ మెట్, సులేమాన్ నగర్, ఎం ఎం పహాడి ప్రాంతాలలో ఇన్స్పెక్టర్ వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో రూట్ మార్చ్ నిర్వహించారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎవరైనా అల్లర్ల కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌ల వద్ద గట్టి బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## మైనార్టీలకు, బడుగు, బలహీన వర్గాలకు
# అండగా కాంగ్రెస్ పార్టీ

**శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్‌లో**

**బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు...**

**కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగదీశ్వర్ గౌడ్...**

**కూకట్‌పల్లి, మే 10 (నమస్తే ఉదయం):**
శేరిలింగంపల్లి నియోజకవర్గ కూకట్ పల్లి డివిజన్ గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో దినబందు కాలనీ నాయకులు దత్తులూరి అశోక్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులలో మల్లేష్, రవీందర్ చారి, నర్సింహ రావు, శ్రీనివాస్,



రోహిత్, హరీష్ కుమార్, శివ దస్తగిరి,గోపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, మణికంఠ, మధు, చంద్రం, నవీన్, శేఖర్, ప్రవీణ్ సాయి, జానీ, ఆకాష్, అక్షయ్, అమర్, సోను, మోసయ్య, అశోక్,కిరణ్, శ్రీనివాస్ చారి, ఫక్రుద్దీన్, వీరభద్రం, రాకేష్, గణేష్, స్వరూప్, వాసు, నవీన్ కి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. ఎంపీ గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిపాయిల్లా పనిచేలాని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల సంజీవ రెడ్డి, కృష్ణ ముదిరాజ్, శివ, పరుశురాం, మోహన్ రావు, ఆవుల రాజు, విష్ణు, ఘట్టం సునీల్, దశరథ్, రఘు, విఠ్ఠల్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్కొండ యాదయ్య**

**ప్రచారంలో కాంగ్రెస్ కు విశేష స్పందన**

**రాజేంద్రనగర్, మే10(నమస్తే ఉదయం):**
పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో భారీ మెజార్టీతో



భవాని కాలనీలో ఇంటింటికి ప్రచారం చేస్తున్న మాజీ ఏఎస్ఐ గోల్కొండ యాదయ్య

గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని భవాని కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోల్కొండ యాదయ్య అన్నారు, శుక్రవారం సర్కిల్ పరిధిలోని భవాని కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేస్తూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో బూత్ నెంబర్ 323 కు చెందిన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఎజాజ్ , నరసింహ, మోహన్, మహిళా సీనియర్ నాయకురాలు స్వాతి, సంగీత, జయలు పాల్గొన్నారు.





నగరంలో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభకు తరలిన బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్, మోడీ సభకు బయలుదేరిన బుద్వేల్ బిజెపి నాయకులు

# ప్రధాని నరేంద్ర మోడీ వైపు దేశ ప్రజల చూపు

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్**

**మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుతున్న ప్రజలు**

**బిజెపి ప్రచారానికి విశేష స్పందన**

**మోడీ సభకు భారీగా తరలిన రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు**

**రాజేంద్రనగర్, మే10(నమస్తే ఉదయం):**
దేశ ప్రజల చూపు బిజెపి వైపు అని బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీధర్ అన్నారు. శుక్రవారం నగరంలోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభకు రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు భారీ సంఖ్యలో ధరలు వెళ్లారు. ఈ సందర్భంగా వై శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి కి 400 సీట్లు రావడం ఎం అన్నారు. తెలంగాణలో అత్యధిక స్థానాలు బిజెపి గెలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ప్రధాని నరేంద్ర మోడీ సభకు బిజెపి రాజేంద్రనగర్ డివిజన్



మోడీ సభకు వెళ్లిన రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి నాయకులు, నాయకు రాళ్లు

ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో బుద్వేల్ నుంచి నరేంద్ర మోడీ జనసభ బహిరంగ సభకు ఎల్బీ స్టేడియం కు కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యులు కోరని సదానందం, రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్ సంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా మాజీ కార్యదర్శి గుంటి రాజ్ కుమార్ డివిజన్ కార్యదర్శి పి సురేందర్ యువ మోర్చా అధ్యక్షుడు రాపర్తి రాకేష్ గౌడ్, డివిజన్ గిరిజన మోర్చా అధ్యక్షుడు ప్రకాష్ నాయక్ ,రాఘవేంద్ర చారి, శత్రజ్ఞ, యాదయ్య, బెక్కం గోపాల్ ,శేఖర్ గౌడ్, బాలుగౌడ్ ,అక్షిత్ గౌడ్, సాయి యాదవ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియం లో జరగబోయే భారీ బహిరంగ సభ జనసభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రధాని నరేంద్రమోడీ సభకు రాజేంద్రనగర్ నుండి బస్సు లో బయలు దేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పవన్ రాజ్, తొండు పల్లి మల్లేష్, ఈ వేణుగోపాల్,ఎం భాస్కర్ యాదవ్, కె నర్సింహ, కె శశిధర్, కె. లక్ష్మి నారాయణ. అరుణ్. జంగయ్య. పెంటయ్య. రమాదేవి కవిత తదితరులు పాల్గొన్నారు.

భారతీయ జనతా పార్టీ రాజేందర్ నగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు పెద్ద ఎత్తులో ఎల్బీ స్టేడియంకి వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో డివిజన్ యువమోర్చా ఉపాధ్యక్షులు విజయ్ యాదవ్ శివశంకర్ భోజరెడ్డి, చంద్రశేఖర్ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.





ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి, చిత్రంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జి వేణుగోపాల్ , ప్రజలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

# నాగర్ కర్నూల్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండానే

**- ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది**

**బీఆర్ఎస్ ప్రజల్లో అపూర్వస్పందన**

**ప్రజా సంక్షేమాన్ని అందించిన కేసీఆర్ నాయకత్వానికి మద్దతు తెలపండి**

**నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కారు గుర్తుకే ఓటు వేయాలి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, మే 10(నమస్తే ఉదయం):**
కాంగ్రెస్, బిజెపి పార్టీలు మోసపూరిత ప్రకటన చేస్తూ ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్న చివరకు నాగర్ కర్నూల్ గడ్డపై ఎగిరేది గులాబీ జెండా నేనని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం గద్వాల పట్టణ పరిధిలోని 16వ రెవెన్యూ కాలనీలో నిర్వహించిన బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...
అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి, ప్రజలను మభ్య పెట్టి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని అన్నారు.అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని ఆరోపించారు. అబద్దాలను ప్రచారం చేస్తూ ఎంపీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ లు గెలుపొందాలని చూస్తున్నాయని, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చెప్పారు.
తెలంగాణ ప్రజలకు సంపూర్ణ సంక్షేమాని అందించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కింది చెప్పారు. కాంగ్రెస్ పాలనలో కరువు తప్ప, అభివృద్ధి లేదని, రైతులను పట్టించుకున్నా పాపన పోలేదని వాపోయారు. ఐపీఎస్ ఆఫీసర్.. విజ్ఞానవంతుడు.. ఒక అధికారిగా ఎన్నో అద్భుతాలు సృష్టించిన వ్యక్తి నాగర్ కర్నూల్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని 1000 గురుకులాలను కేసిఆర్ ప్రారంభిస్తే.. వాటిని సమర్థవంతంగా నడిపిన మొనగాడు ఆర్ఎస్పీ కొనియాడారు. ఇలాంటి అభ్యర్థి నాగర్‌కర్నూల్‌కు మళ్లీ దొరకడు. ఆయన పార్లమెంట్‌లో అడుగు పెడితే మన నడిగడ్డ గౌరవం పెరుగుతుందన్నారు.ప్రజలు ప్రస్తుత పరిస్థితితులను గమనించి ఓటు వేయాలని కోరారు. తెలంగాణ ప్రజల పక్షాన నిలిచే బీఆర్ఎస్ కు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికల ప్రచారం లో ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తుందని, కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని చెప్పారు.

ఈ కార్యక్రమంలో జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్ కౌన్సిలర్స్ మురళి, దౌలు నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు గద్వాల టౌన్ పార్టీ అధ్యక్షులు గోవిందు ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి ఉపాధ్యక్షులు ధర్మ నాయుడు, మాజీ చైర్మన్ జి. వేణుగోపాల్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహబూబ్ భగీరథ వంశీ కురుమన్న, తెలుగు లక్ష్మణ్, వంట భాస్కర్, మధు, రజక శంకర్, సీతారాములు, రామాంజనేయులు ,దౌలన్న, తేజ, శ్రీను, గంట రమేష్ ,నర్సింహులు, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లు చైతన్యంతో కదలండి... పోలింగ్ శాతాన్ని పెంచండి

**- ప్రభుత్వ ప్రచారకర్త సింగర్ శ్రావ్య**

**రాజేంద్రనగర్, మే10(నమస్తే ఉదయం):**
ఓటర్లు చైతన్యంతో ముందుకు కదలి పోలింగ్ శాతాన్ని పెంచాలని, ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని అధికారులు స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పిలుపునిచ్చారు.
గుడ్ ఫ్రెండ్స్, లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ పార్కులో ఓటర్ల చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరఫున ఓటర్ ఐకాన్‌గా వ్యవహరిస్తున్న, సింగర్ పాడుతా తీయగా ఫేమ్ శ్రావ్య ముఖ్యఅతిథిగా, నోడల్ ఆఫీసర్ బండ్లగూడ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర హాజరయ్యారు. పల్లెల్లో కంటే పట్టణాలలో, నగరాలలో పోలింగ్ శాతం మరీ తక్కువగా నమోదు అవుతున్నందుకు వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిని నివారించడానికి హెూటల్లు చైతన్యంతో ముందుకు కదలి పోలింగ్ వదల లో తమ విలువైన ఓటు హక్కును వినియోగి కావాలని వారు పిలుపునిచ్చారు. ఓటర్లలో చైతన్యం తీసుకురావడానికి స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లు సహకారంతో విస్తృతంగా ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని



కాలనీవాసులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

నిర్వహిస్తున్నట్టు శరత్ చంద్ర వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో లక్ష్మీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నవీన్, బాధ్యులు మహేందర్, ప్రొఫెసర్ కనకయ్య యోగా మాస్టర్ సుధాకర్, గుడ్ ఫ్రెండ్స్ అసోసియేషన్ బాధ్యులు మేడం మధుసూదన్, సహదేవ రెడ్డి, కొంగల శ్రీనివాస్ ,హరినాథ్, సిరి పాల్ రెడ్డి , గౌతమ్ తదితరులు పాల్గొన్నారు

# టీ పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా దేశాల భూపాల్

**రాజేంద్రనగర్, మే10(నమస్తే ఉదయం):**
తెలంగాణ రాష్ట్ర పీసీసీ లీగల్ సెల్ మానవ వనరుల అభివృద్ధి విభాగం రాష్ట్ర కన్వీనర్ గా రాజేంద్రనగర్ మాణిక్యమ్మ కాలనీకి చెందిన న్యాయవాది దేశాల భూపాల్ రెండవసారి ఏకగ్రీవంగా నియమితులైనారు.

ఈ మేరకు ఆయనకు టీ పీసీసీ లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేశాల భూపాల్ మాట్లాడుతూ, 1999 నుంచి న్యాయవాద వృత్తిలో కొనసాగు తున్నానన్నారు. 15 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేస్తున్నట్లు తెలిపారు. తనకు టీ పీసీసీ లీగల్ సెల్, మానవ వనరుల విభాగం రాష్ట్ర కన్వీనర్ గా రెండవసారి అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా రాహుల్ గాంధీ, అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.





## దేశ ప్రజలకు అన్నం పెడుతున్న రాజేంద్రనగర్‌లోని జాతీయ వరి పరిశోధనా సంస్థ : డాక్టర్ టి.ఆర్.శర్మ

**రాజేంద్రనగర్, మే10(నమస్తే ఉదయం):** భారతదేశ ప్రజలకు అన్నం పెడుతున్న రాజేంద్రనగర్ లోని జాతీయ వరి పరిశోధన సంస్థ ( ఐ ఐ ఆర్ ఆర్) చేస్తున్న కృషి ఎన్నటికీ మరిచిపోలేనిదని భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐ సీ ఏ ఆర్) క్రాప్ సైన్సెస్ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ టి ఆర్ శర్మ అన్నారు. ఐ సి ఏ ఆర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్( సీడ్స్ ) డాక్టర్ డీకే యాదవ , ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ డాక్టర్ సి తారా సత్యవతి , ఐఐ ఆర్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి రామన్ సుందరంతోపాటు వారి శాస్త్రవేత్తలతో కలిసి ఐఐ ఆర్ ఆర్ పంట పొలాలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి ఆర్ శర్మ మాట్లాడుతూ వరి ధాన్యాల ఉత్పత్తులు , నూతన వంగడాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాల గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాలలో పండించే వరి ఉత్పత్తులకు కావలసిన నాణ్యమైన విత్తనాలు రాజేంద్రనగర్‌లోని ఐఐఆర్ ఆర్ నుంచే ఎక్కువ శాతం సరఫరా అవుతుండడం సంతోషకరమన్నారు. ఐఐఆర్ఆర్ డైరెక్టర్ డాక్టర్ మీనాక్షి రామన్ సుందరంతోపాటు వారి శాస్త్రవేత్తలను ఆయన అభినందించారు.

## అభివృద్ధి కోసం కాదు స్వార్థం కోసం పార్టీ మారారు: చేవెళ్ల ప్రసాద్

**శంషాబాద్, మే 10( నమస్తే ఉదయం):** మధురా నగర్ కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి మారడాన్ని టిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చేవెళ్ల ప్రసాద్. సింగిల్ విండో చైర్మన్ ముద్ద మల్లారెడ్డి తదితరులు మాట్లాడుతూ కౌన్సిలర్ స్రవంతి శ్రీకాంత్ రెడ్డి ఆయన అనుచరులు పార్టీ మారడానికి అభివృద్ధి పనులే కారణం అని పేర్కొనడాన్ని వారు



తీవ్రంగా తీయబట్టారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవతో మధుర నగర్ కాలనీలో ఇప్పటికే దాదాపు నాలుగున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అయినప్పటికీ అభివృద్ధి పనుల కోసం పార్టీ మారినట్లు ఆయన పేర్కొనడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. కేవలం తమ స్వార్థం కోసం అధికార పార్టీ నాయకుల వద్ద డబ్బులకు కక్కుర్తి పడి పార్టీ మారారని ఆరోపించారు. అభివృద్ధి చేయాలనే ఆత్రుత ఉంటే ఇదే పార్టీలో ఉండి నిధులు సాధించడానికి పోరాటం చేయాలని సూచించారు. నూతన భవన నిర్మాణదారుల వద్ద పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న వీరు ప్రతిపక్షంలో ఉంటే తమ ఆటలు సాగవని అధికార పార్టీలోకి మారారని వారు విమర్శించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ ఘోరంగా విఫలమైందని దురదృష్టకరమని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తోట రాములు ముదిరాజ్. జెల్లపల్లి శ్రీనివాస్. శ్రీశైలం. బూడిద రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి ప్రజా నాయకుడు రంజిత్ రెడ్డిని గెలిపించాలి

- ఎన్నికల డివిజన్ అధ్యక్షులు బోక్క ప్రభాకర్ రెడ్డి, కో ఆర్డినేటర్ పలుగుచెరువు మహేష్

**రాజేంద్రనగర్, మే10 (నమస్తే ఉదయం):** రాజేంద్రనగర్ డివిజన్ లో రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర కాలనీ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు



గడప గడప ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని గెలిపించాలని ఆరు గ్యారంటీ పథకాల అమలు చేసే ప్రభుత్వాన్ని దీవించాలని హస్తం గుర్తుకు ఓటువేయాలని ఓటర్లను అభ్యర్థించారు.

రాజేంద్రనగర్ డివిజన్ పెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి రాజేంద్రనగర్ డివిజన్ ఇంఛార్జి లు పలుగుచెరువు మహేష్ , లలిత్ వర్రీ, రాజేంద్రనగర్ విలేజ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ మూడుమల ఉప్పర్పల్లి విలేజ ప్రెసిడెంట్ సాయి ముదిరాజ్, జాన్ పాల్, ఉమ మహేశ్వరి నారాయణ ముదిరాజ్ మహేందర్ విశాల్ మహేష్ సురేష్ సుభాష్ అరుణ్ రాజు సాయి కిరణ్ కిషోర్, దానయ్య యాదవ్, రాపోలు సత్తయ్య, నాగరాజ్, మహేష్, రెబల్ సాయి
రఫీక్, ఉమర్, జంగయ్య, అర్జున్, చేరుకుల రవి, శంకర్, నిఖిల్, మనోహర్, అమిత్, వేణు, జగదీష్, దీపక్,సందీప్, రజినీ, వంశి, మహేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని సభకు తరలిన బిజెపి నాయకులు

**రాజేంద్రనగర్, మే10(నమస్తే ఉదయం):** నగరంలోని ఎల్బీ స్టేడియంలో జరిగిన ప్రధాని నరేంద్ర మోడీ సభకు రాజేంద్రనగర్ సర్కిల్ బిజెపి నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. శుక్రవారం సర్కిల్ కు చెందిన బిజెపి నాయకులు కిరణ్ చారి, శాబాద విజయ్ కుమార్, కాడెం సుధాకర్, రాచూరి రాజశేఖర్ తదితరులు తరలి వెళ్లారు.



# రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి వైపు దూసుకెళ్తుంది:వంశీచంద్ రెడ్డి

**షాద్ నగర్,మే 10(నమస్తే ఉదయం):** సిఎం రేవంత్ రెడ్డి ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి వైపు దూసుకుపోతుందని మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన రోడ్ షో లో ఆయన మాట్లాడుతూ...రేవంత్ అన్న ముఖ్యమంత్రి అయ్యాక మహిళలందరూ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు.యువకులకు మూడు నెలల్లోనే 32వేల ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి.పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వస్తుందని అన్నారు.పేదలకు అందరికీ కూడా ఇవాళ రేవంతన్న పెద్దకొడుకయ్యి 10 లక్షల గుండె ధైర్యం ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చాడు అని అన్నాడు.కేటీఆర్ నరేంద్ర మోడీ సిలిండర్ రేటుని రూ.400 నుంచి 1200 చేస్తే రేవంతన్న నా ఆడబిడ్డలు బాధపడొద్దు,కష్ట పడొద్దు అని రూ.1200 ఉన్న సిలిండర్‌ని ఇవాళ రూ.500కి ఇస్తున్నాడు అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కేసీఆర్, దేశంలో ఉన్న నరేంద్ర మోడీ పదేండ్లల్ల ఒక్క ఇళ్లు ఇయ్యకుంటే ఇయ్యాల రేవంతన్న ముఖ్యమంత్రి అయ్యి షాద్ నగర్‌లో ఉన్న నిరుపెద్దలందరికిరూ. ఐదు లక్షలకి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోనున్నారు అని,9వ తారీకు వరకు రైతు భరోసా పైసలు ఇస్తామని ఆరవ తారీఖు నాడు వేశాం అని, ఆగస్టు 15వ తారీకు వరకు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయబోతున్నాడు అని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే



షాద్ నగర్ లో జరిగిన జన జాతర కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని భారీ గజమాలతో అబద్ధం కలుపుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,జడ్పీటీసీలు విశాల,జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి తదితర కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నాయకత్వంలోనే మైనార్టీలకు సంక్షేమం

- ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్...

**కూకట్‌పల్లి, మే 10 (నమస్తే ఉదయం):** తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు అనేక విధాలుగా కెసిఆర్ న్యాయం చేశాడని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ అన్నారు. నియోజకవర్గం పరిధి అల్విన్ కాలనీ డివిజన్ లో గల మజిత్ ప్రాంగణమలో అరేకపూడి గాంధీ ఆదేశాలతో శుక్రవారం నమాజ్ అనంతరం మైనారిటీ సోదరులను కలిసి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కసాని జ్ఞానేస్వర్ కారు గుర్తుకు ఓటువేసి గెల్పించమని మైనారిటీ బిఆర్ఎస్ అధ్యక్షులు శర్ఫుద్దీన్ , కాసినాథ్ యాదవ్, శ్రీనివాస్ తో కలిసి జిల్లా గణేష్ కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వవర్ రావు ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో మైనారిటీ సోదరులకు రంజాన్ తోపా , మజిత్ కమిటీ లకు, ఇఫ్తర్ విందులకు సహాయం, షాది ముబారక్ తదితర కార్యక్రమాలను దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లిన ఘనత బిఆర్ఎస్



పార్టీదే అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇవన్నీ విస్మరించి మైనారిటీ సోదరుల మనోభావాలను దెబ్బతీసే విదంగా ఉందని వారు అన్నారు. కావున ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు రూపంలో తగిన గుణపాఠం ప్రజలే చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జాన్, జగదీష్, లల్లన్ పజల్, రమేష్, రాములు గౌడ్, సాయి గౌడ్, రవి, వీరేశ్, హరీష్, వంశీ, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి డాక్టర్ రంజిత్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న కళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి, చిత్రంలో సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు డి ఝాన్సీ

## కూకట్‌పల్లి నియోజకవర్గంలో హెూరోత్తిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రచారం....

పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు ఖాయమని ఆశాభావం వ్యక్తం చేస్తున్న నాయకులు

సుడిగాలి పర్యటన చేసిన సునీత మహేందర్ రెడ్డి...

**కూకట్‌పల్లి, మే 10 (నమస్తే ఉదయం):** పార్లమెంటు ఎన్నికల ప్రచార ఘట్టానికి ఒక్కరోజే టైమ్ ఉండటంతో కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని హెూరెత్తించింది. కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట, కెపిహెచ్బి డివిజన్లో పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ పాదయాత్రలు, రోడ్డు షోలతో శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. కార్యకర్తలను కలుస్తూ, కరపత్రాలను పంచుతూ, ఓట్లు అడుగుతూ, ఇంటింటికి తిరుగుతూ పెద్ద ఎత్తున ప్రచారం కొనసాగించారు. ప్రజల నుండి తనకు భారీ మద్దతు లభిస్తుందని లక్ష ఓట్లకు పైగా మెజార్టీతో తన గెలుపు ఖాయమని సునీత పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి గానీ రాష్ట్రంలోని టిఆర్ఎస్ ప్రభుత్వాలు గాని పేద ప్రజలకు చేసి%శీ%ది ఏమీ లేదని మోయలేని విధంగా ధరలను పెంచి వారి నడ్డి విడిచిందని కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న మల్కాజ్గిరి సీటును ప్రజలందరి అభిమానంతో తిరిగి నిలబెట్టుకుంటామని రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. అంతకుముందు ఇందు ప్రాజెక్టులో మరియు విష్ణు విస్తారా అసోసియేషన్లతో సునీత, బండి రమేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు స్థానికంగా నెలకొన్న సమస్యలను



వీరి దృష్టికి తీసుకురాగా ఎన్నికల అనంతరం వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి సత్యం శ్రీరంగం, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి

కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో విశేష స్పందన

**రాజేంద్రనగర్, మే 10(నమస్తే ఉదయం):** చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ జి రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని పీసీసీ మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు ఏ సదాలక్ష్మి అన్నారు.

శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి, ఎర్ర బోడల లో సర్కిల్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు డి ఝాన్సీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా సదా లక్ష్మీ మాట్లాడుతూ... దేశం యావత్తు కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వీస్తున్నాయని... ఏఐసీసీ అధినేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నా రన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతి పథంలో ముందుకు వెళ్లడంతో పాటు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు స్వేచ్ఛ ఉండాలని అందుకోసం ప్రజలు స్వేచ్ఛగా ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా విశేష స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుచుకోవటం ఖాయం అన్నారు.

## తెలంగాణను దోచుకున్న ముసలి నక్క కేసీఆర్

సాధించిన తెలంగాణకు న్యాయం చేసేందుకే పోరాటం

షాద్ నగర్ సంక్షేమం, అభివృద్ధి నా బాధ్యత

రేవంతన్నకు తమ్ముళ్ళలా జోడు ఎడ్లలా పని చేస్తాం:షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్ నగర్,మే 10 10(నమస్తే ఉదయం):** ఏళ్లుగా అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులపాలు చేయడంతో పాటు,ప్రజలను దోచుకుతిన్న ముసలి నక్క కేసీఆర్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండిపడ్డారు.శుక్రవారం పట్టణ ముఖ్యకూడలిలో సీఎం రేవంత్ రెడ్డి కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...కష్టపడి సాధించుకున్న తెలంగాణకు న్యాయం చేసేందుకే ఈ పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో సంక్షేమం అభివృద్ధి తన బాధ్యతగా ఆయన చెప్పుకొచ్చారు.పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి అలైన్ మెంట్ మార్పు,పీజీ కళాశాల ఏర్పాటు,ఈఎస్ఐ వంటి అంశాలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి పత్రాన్ని ఇస్తున్నట్లు తెలిపారు.పార్లమెంటు ఎన్నికల్లో వంశీ చంద్ రెడ్డికి ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.రేవంతన్న సారథ్యంలో



ప్రజలకు నమస్కరిస్తున్న పాలమూరు ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి

తమ్ముళ్ళ వలె ఉంటూ జోడెడ్లలా పనిచేస్తామన్నారు. తెలంగాణ ఖజానాను గుండు సున్నా గా మార్చిన ఘనత గత పాలకులదన్నారు.తెలంగానలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుండి విడతల వారిగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూ పేదల ప్రభుత్వంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో బ్రహ్మారథం పట్టాలని పిలుపు ఇచ్చారు.

## కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన రాహుల్ గాజుల

**శంషాబాద్, మే 10( నమస్తే ఉదయం):** టిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్యదర్శి జిల్లా లింగాయత్ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు గాజుల రాహుల్ ఆ పార్టీ




రాహుల్ కు పార్టీ కండువా కప్పి స్వాగతిస్తున్న చేవెళ్ల ఎంపీ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి

సభ్యత్వానికి రాజీనామా చేసి భారతీయ జనతా పార్టీలో చేరారు. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

యువకులు. లింగాయత్ సమాజం మొత్తం కొండ విశ్వేశ్వర్ రెడ్డి విజయానికి కృషి చేయాలని రాహుల్ పిలుపునిచ్చారు. విశ్వేశ్వర్ రెడ్డి విజయం కోసం ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తామని తెలిపారు.

**Printed and Published M. DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, HNO:6-2-4/1,Shivaram pally ,Rajendranager, Ranga Reddy Dist, Telangana State -500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally, NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.VANITHA REDDY. "RNI. Title- Code: TEL TEL 12232**. Cell: 89779 39135.